

# కల్చర్

**ఎం.వి.ఎస్.ఎస్. ప్రసాద్**

బస్సు వేగంగా ప్రయాణిస్తోంది. నా ఆలోచనలు అంతకన్నా వేగంగా ప్రయాణిస్తున్నాయి. మనిషి మనసును మించి వేగంగా వెళ్ళే వాహనాన్ని ఊహించడం కష్టం. నాకు మొదటి నుంచి బస్సు ప్రయాణం అందులో పగటి పూట ప్రయాణం అంటే మహా చిరాకు. కాని తప్పనిసరి అయి బయలుదేరవలసి వచ్చింది. నా భార్యకి పురిటి రోజులు. పిల్లలు ఆడదానికి మొదటి కానుపు రెండవ జన్మ అంటారు. 'ఎలా ఉందో ఏమిటో' అనుకున్నాను ఒక్కసారి. మళ్ళీ నా భయానికి నాకే నవ్వు వచ్చింది. డాక్టరుగా ఎన్నో పురుళ్ళు పోయడం చూసాను. అవసరమని పిస్తే "సి జేరియన్" చేసి తల్లి, బిడ్డలను వేరు చేయడం కళ్ళారా చూసాను. కాని నా భార్య దగ్గరి కొచ్చేసరికి ఎందుకో చెప్పలేని ఆదుర్దా నా మనస్సుని ఆవహించింది. డాక్టరుగా నా మనస్సు మొద్దుబారిపోయినా ఒక భర్తగా, కాబోయే తండ్రిగా, నా హృదయంలో ఒక భాగం ఇంకా సున్నితంగా ఉందేమో!! నా దృష్టి ముందు సీట్లో కూచున్న ఇద్దరు అమ్మాయిలమీద పడింది. పరీక్షగా చూసేసరికి వాళ్ళిద్దరూ మెడికల్ స్టూడెంట్స్ అని తెలిసింది. సభ్యత కాకపోయినా నా దృష్టి మరల్చుకోవడం కోసం వాళ్ళ మాటలు వింటూ కూచున్నాను. సినిమా తారల గురించి, రాజకీయాల గురించి, క్రికెట్ గురించి, ఫేషన్స్ గురించి ఒకటేమిటి ప్రపంచంలో అన్ని విషయాల గురించి చర్చిస్తున్నారు.

ఇంతలో ఒకఅమ్మాయి—

"అటు చూడు రాధా. ఆ గళ్ళచొక్కా అబ్బాయి మనకేసి ఎలా చూస్తున్నాడో!" అంది.

"అవునే! నేనూ గమనించాను. ప్రతినిమిషానికి ఇటు తలతిప్పి చూస్తున్నాడు. బొత్తిగా మేనర్సు లేవనుకుంటాను."

"మేనర్సా పాడా!? ఇంటి దగ్గరనుంచి తలి దండ్రులు కష్టపడి డబ్బు పంపిస్తారు. వీళ్ళేమో సినిమాలకి, సిగరెట్లకి డబ్బులు తగలేసి చదువులకు సున్నా పెడతారు. ఏదో కష్టవాళ్ళ బలవంతంమీద చదువుతున్నారు గాని వీళ్ళకి అసలు ఇంట్రస్టు ఉండి ఏడిస్తేగా."

"ఛ ఛ! మళ్ళీ ఇటే చూస్తున్నాడు. వట్టి రోగ్‌లా వున్నాడు."

"ఏమో పాపం! ఈ రాధాదేవిగారు అంతగా ఆకర్షించారేమో ఈ ప్రబుద్ధుడిని. పాపం ఏం చేస్తాడు. విశ్వామిత్రుడంతటి వాడికే తప్పలేదు."

"ఏయ్ శకుంతలా పిచ్చిగా వాగకు. అవునూ బస్సులో ఇంతమంది ఉన్నారని కూడా లెక్కచేయకుండా ఏమిటతని పిచ్చి వేషాలు. బస్సు ఎక్కినప్పటినించీ ఇదేవరస"

"పైకి చూడు ఎంత అమాయకుడిలా ఉన్నాడో!! ఇటువంటి వాళ్ళే సభ్యత, సంస్కారం అంటూ స్టేజిమీద ఉపన్యాసాలు దంచేస్తారు. రోడ్డుమీద ఆడపిల్ల కనపడితే చాలు శేకిలిగా ప్రవర్తిస్తారు."

"అవునే! బాగా గుర్తుచేసావు. మొన్న ఇంటర్ కాలేజియెట్ ఎలక్యూషన్‌లో సభ్యత, సంస్కారం అంటూ లెక్చర్ దంచింది ఇతనే కదూ. వట్టి కల్చర్‌లెస్ బ్రూట్."

"అంతా హిపోక్రసీ, అయినా అంత మంచివాడులా కనిపించేవాడు ఎవ్వడూ దేంజరేనే."

"ఆ మొహంచూడు. అచ్చు సినిమాలో విలన్ పోజూ పెడతాను."

అంతవరకూ కిటికీదగ్గర మౌనంగా కూచుని ఉన్న అమ్మాయి "శకుంతలా మీరు కాసేపు వాగడం ఆపేస్తారా. తలనెప్పి వస్తోంది" అంది.

హస్త ప్రయోగము - నపుంసకత్వము

# సెక్సు హాస్పటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రదించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ.2.(A.P)

మఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

## 1,00,000 ఆకలిచావులు

పూనా : హెర్రింజెర్ రెపెల్లెంట్స్ వారి రీసర్చి డైరెక్టర్ శ్రీ మధుకర్ సుకాత్మే, పది సంవత్సరాల అపూర్వ పరిశోధన ఫలితంగా, మార్కెట్టులో విడుదల చేసిన రెపెల్లా 70 అనే క్రొత్త ఔషధం వలన ముగా దేశంలోని వివిధ ప్రాంతాలలో మానవ రక్తాన్ని పీల్చలేక లక్షలాది దోమలు ఆకలితో చనిపోతున్నట్లు వార్తలందుతున్నవి.

బిళ్లల రూపంలో లభించే రెపెల్లా 70ని ముందుగా పొడి చేసి నీటిలో కరగించాలి. ఇది విష రహితమైనది. సరసన గలది. పూర్తి నిరపాయకరమైనది. నిరంతరము దోమలను నివారించే శక్తి కలిగి ఉంటుంది. దీనిని రాత్రి పగలు కూడా వైద్యశాలలు, బ్యాంకులు, హోటల్సు, ఆఫీసులు, ఫ్యాక్టరీలు మొదలగువానిలో ఉపయోగించవచ్చును.

స్థానికంగాషాపులలో లభించకపోతే స్థానిక డీలరును విచారించండి. 6 పాకెట్లుగల రెపెల్లా 70 కోసం రు. 40 లను మని ఆర్డరు ద్వారా పంపండి.

డైనామార్క్
3-6-14/10 వికాజీఎస్టేట్
హిమయత్‌నగర్
హైదరాబాద్—500 029 [ఏ.పి.]
ఫోన్: 221 920.

ఒక కుటుంబానికి ఆరు నెలల ఉపయోగానికి 6 పాకెట్లు సరిపోగలవు. ఈ మందు నిరంతరము వాడుతూ ఉంటే, దీపాల చుట్టు చేరే బల్లులు, ఇతర క్రిమికీటకాలు కూడా అదృశ్యమవుతాయని గమనించ బడింది.

రెపెల్లా 70 వాడండి మలేరియా, మెదడు వాపు వ్యాధి, దోమల నుండి మిమ్ము రక్షించుకోండి. ఒక గదిలో దోమల నివారణకు 1 రోజుకు 20 పైసలు మాత్రమే ఖర్చు.

"తలనెప్పివస్తే నీస్సోనేసుకో సరితమ్మ తల్లీ" అంది శకుంతల అనే అమ్మాయి నవ్వుతూ.

"ఏయ్ సీరియస్ గా చెపుతున్నాను. హాస్టల్‌లో నీటూ తప్పదు మీ గొడవ. ఇక్కడన్నా ఊరుకుంటే బాగుంటుంది."

"చిత్తం. రాణిగారూ" అంది శకుంతల, చిన్నగా నవ్వుతూ.

"ఏమిటే సరితా !? మేము ఊరికేనే ఊకదంపుడు మాట్లాడటంలేదు. వుయ్ ఆర్ డిస్‌కసింగ్ సర్టెన్ ఇంపార్టెంట్ ప్రాబ్లెమ్స్. ఇష్టమైతే నువ్వు గాడా పార్టిసిపేట్ చెయ్. లేక తె మానెయ్. అంతేగాని విసుక్కోవడం బాగలేదు."

"అబ్బ! నిక్కడలేని ప్రాబ్లెమ్స్ నీకే కావాలి రాధా. కాస్త ఈ తెలివి, తెగువ చదువులో చూపిస్తే బాగుంటుంది."

"చూడు శకుంతలా సరిత నన్ను ఎలా ఏడిపిస్తోందో ! నేను మెడిసెన్‌లో ఫెయిల్ అయ్యావనేకదా చూడు ఈసారి డిస్టింక్షను తెచ్చుకోకపోతే" అంది రాధ ఉక్రోషంగా.

"ఇదిగో సరితా మీరిద్దరూ అనవసరంగా కోపం తెచ్చుకుంటున్నారు. ఇంతకీ విషయం నువ్వు విన్నావుగా. ఆ అబ్బాయి మనకేసి అదోలా చూడడంలా !??"

"ఏమే శకుంతలా విన్నమాట అడుగుతాను కోపం తెచ్చుకోవుగా."

"కోపందేనికి !? అడుగు."

"నువ్వు అటు చూడక పోతే అతను నీకేసి చూస్తున్నాడని నీలా తెలిసింది !?"

"ఏయ్ సరితా !... చివరికి తప్పంతా మాదేనంటావా !?"

"అనను. కాని రెండు చేతులు కలిస్తే కాని శబ్దం కాదు. ఏమంటావు !"

"సరేనే ! "ఈవ్‌టీజింగ్" చార్జెస్‌మీద ఈ మధ్య తెగ అరెస్ట్‌లు జరుగుతున్నాయి. శిక్షలు పడుతున్నాయి. మరి అవి అసలు చేసే వాళ్ళంతా తెలివి లేనివాళ్ళా, నీలా ఆలోచించే శక్తి లేనివాళ్ళా!?" రాధ అందుకుంది.

"చూడు రాధా నేనొకటి చెపుతాను. మనం తల వంచుకు పోతుంటే వెకిలి వేషాలు వేసే ధైర్యం నూటికో కోటికో ఒకడికి ఉంటుంది. కాని మనం చూసే ఓరచూపులు, దొంగచూపులే వాళ్ళని ఎంకరేజ్ చేస్తాయి."

## కల్చర్

సంభాషణ ఆసక్తికరంగా నడుస్తోంది. నేను సీటులో కొంచెం సర్దుకు కూచున్నాను.

"నీలాంటివాళ్ళు ఉండబట్టే మన గతి ఇలా ఉంది విన్ని "లిబ్" మూవ్‌మెంట్‌లు వస్తే ఏంలాభం; అయినా మగజాతి మీద నీకే సానుభూతి తగదే"

"మన తండ్రి, అన్న కూడా మగవాళ్ళేనే !!..."

"సరే సరితా. మరి ఆ మాటే మగవాళ్ళెందుకు అనుకోరూ అని."

"తప్పకుండా అనుకుంటారే, కానీ మనమే అలా ఆలోచించలేకపోతున్నాం. అయినా మనం 60 సెంటీమీటర్లు గుడ్డ కూడా లేని 'ఓపెన్‌నెక్' బౌసులూ, జీన్సూ వేసుకుంటూంటే నివడకన్నా పిచ్చి పడుతుంది."

"నువ్వు శుద్ధ పాత చింతకాయ పచ్చడివే."

"కొత్తది రుచియైనా పాతపచ్చడే ఆరోగ్యం!! మనం మన వేషభాషల్లో వెర్రి తలలు వేస్తూ ఉన్నప్పుడు మనం ఇతరుల కామెంట్స్‌కి ప్రిపేర్ అయి ఉండాలి. వాళ్ళు చేసే కామెంట్స్‌ని గాని, వాళ్ళు ఆ విధంగా కామెంట్స్ చేయడాన్నిగాని సమర్థించను. కాని వాళ్ళకా ఛాన్సు ఎందుకివ్వాలి అని."

"నమస్కారం తల్లీ. నీతో వాదించే శక్తి నాకు లేదు. నీకు బొత్తిగా విషయాలు తెలియవు. వాదించడం అనవసరం" అంది కోపంగా రాధ.

సరిత రాధకేసి ఆశ్చర్యంగానూ, జాలిగాను చూసి, కిటికీ వైపుకి తల తిప్పుకుని ప్రకృతి దృశ్యాలను చూడడం మొదలు పెట్టింది.

"అయినా ఇలాంటి వాళ్ళు ఉన్నంత కాలం లాభంలేదే. ఈ మగవాళ్ళు మరీ బరితెగించి పోతున్నారు. "కల్చర్" అన్నది అణు మాత్రం కూడా కనిపించడం లేదు ఆ ప్రబుద్ధుడిలో. ఉండు దులిపి వస్తాను" అంది రాధ.

"ఊరుకోవే. అతను ఏం చేసాడని వెళ్ళి అడుగుతాం; అతను బ్రూట్ అనుకో. మన గొప్పతనం మనం చూపించాలిగా."

నాకు మంచి కాలక్షేపంగా ఉంది. "ఓరి దుర్మార్గుడా! ఇందాకటి నుంచి వాళ్ళ

సంభాషణ దొంగచాటుగా వింటున్నావే. నీ సంస్కారం ఎక్కడ వీడిపోయింది'' అని నా అంతరాత్మ నన్ను నిలదీసింది. నిజమే. వాది తప్పే కాదనను. కాని కొన్ని పరిస్థితు ల్లో మన సభ్యత, సంస్కారం పక్కన పెట్టేస్తాను. ప్రస్తుతం నేను చేసిందీ అదే. నిజానికి నాకు కూడా అతని ప్రవర్తన వింతగా తోచింది. ఆరోజు అతను మాట్లా డడం నా చెవులారా విన్నాను. 'మరి ఇతని ప్రవర్తనకు అర్థమేమిటో' అని బుర్ర బద్దలు గొట్టుకున్నా అర్థం కాలేదు!!! కాని వీళ్ల మాటలు మరీ కొత్తవుగా అని పించాయి.

ఆ అమ్మాయిల ముందు సీట్లో ఒక ముసలాయన, 10, 12 ఏళ్ళ అమ్మాయి కూచుని ఉన్నారు. ఉన్నటుండి ఆ ముస లాయన,

"ఒరేయ్ రాజా, జ్యోతికి తల తిరుగు తున్నట్టుగా ఉందిట'' అని అరిచాడు.

ఆ అబ్బాయి ఒక్క ఉదుటున లేచి వాళ్ళ సీటు దగ్గరికి పరిగెత్తాడు. ఆ ముస లాయన, అతడు ఇద్దరూ కంగారు పడడం ప్రారంభించారు. బస్సులో అందరి దృష్టి వాళ్ళమీద పడింది. ఆ పాప ఉన్నట్టుండి మెలికలు తిరిగి పోసాగింది. తల పట్టుకొని విపరీతంగా బాధపడి పోతోంది. నేను గబుక్కున లేచి వెళ్ళి ఆ పాప చేయి అందు కున్నాను. 'పల్స్' చాలా ఒడుదుడుకుగా ఉంది. డ్రైవర్ బస్సును ఆపుచేసాడు.

"ఏమయింది పాపకి'' అని అడిగాను ముసలాయన్ను ఉద్దేశించి. కాని ఆయువకుడే సమాధానం చెప్పాడు.

"రెండు రోజుల నుంచీ జ్వరంగా ఉందండి. తల విపరీతంగా నెప్పిఅంటోంది. మొదట్లో ఏదో నాటువైద్యం చేయించా మండి. కాని లాభం లేదని హాస్పిటల్‌కి తీసుకువెడుతున్నాము'' అన్నాడతను గుడ్ల నీరు కక్కుకుంటూ.

"రామాపురంలో బస్సు ఎక్కింది మీరేనా?'' అని అడిగాను.

"అవును సార్. మాకా ఆస్పత్రి దగ్గర. కాని-అటు వెళ్ళే బస్సు ఇంకోగంట వరకూ లేదన్నారు. అదికూడా సరిగ్గా టైముకి రాదు. ఆలస్యం చేయడం మంచిది కాదని ఇటు బయలుదేరాం.'' ప్రయాణాలలో ఎప్పుడూ నా మెడికల్ కిట్ దగ్గరుంచు


మీరు మిక్సీ గ్రైండరు కొనాలనుకుంటున్నారా!


మీకు ఏది కొనాలో ఎన్నుకొనేందుకు మేము సహాయపడగలం
మీ ఇంటివద్ద ఉచితంగా ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుంది.
* విజయవాడ పట్టణం వరకే పరిమితం * కొనాలనే నియమం లేదు

దయచేసి సంప్రదించండి!

ఫోన్: 76369

ఆడియో విజన్
ప్రకాశం రోడ్డు, విజయవాడ-2.

అథరైజ్డు డీలర్లు:
ర్యాలీ మిక్సు, మెకో మిక్సు, క్లీరటోన్.

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

నటి ఫొటోతో అడ్రసులు
ఒక సినీనటి ఫొటోతోపాటు నటీనటులందరి అడ్రసులు గల లిస్ట్ కావాలంటే, రు. 1—50 పైసలు, నటీనటుల, దర్శకుల, రచయితల, నిర్మాణ సంస్థల అడ్రసులు గల పుస్తకంతోపాటు ఒక సినీనటి ఫొటో కావాలంటే, రు. 2—50 పైసలు. ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.
ఈ అపూర్వ అవకాశాన్ని జారవిడవకండి.
వై. కె. మూర్తి,
దాసరివారివీధి, విజయవాడ-2.

డా. పి వి. కె. రావ్, B.A. సెక్స్ స్పెషలిస్ట్

వైద్య విద్వాన్ — వైద్యాచార్య
హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, స్వప్నస్ఖలనము, శుక్లనష్టము గుహ్యరోగములకు, సంతానలేమి వారలకు శాస్త్రీయ చికిత్స, పోస్టు ద్వారాకూడా చికిత్స గలదు.
రావూస్ క్లినిక్,
టి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700. & 1010

75 సం.ల
అఖండ ఖ్యాతి!
రోజాపుష్పలేహ్యం
మలబద్ధకమును ఖండించి...సాఫీ విరేచనము కలిగించు 'లాక్సేటివ్'
ప్రప్రథమంగా మార్కెట్‌లోకి తెచ్చి ప్రఖ్యాతిగాంచిన నిజ సంపూర్ణ ఆయుర్వేద అనుభూత యోగము.
150 గ్రాముల మల్టీ కలర్ టిన్ రూ 3-50
పోస్టేజి అదనం!
పి.శి.ప. అండ్.కో
పెరిదేపి-523273, ప్రకాశం జిల్లా.
జంట నగరముల స్టాకిస్టులు: వసంత మెడికల్ స్టోర్స్
4-4-293, కోఠి, బ్యాంక్ రోడ్, హైదరాబాద్ 1.


# కల్చర్

కుంటాను. అది చాలా మంచిది అయ్యింది. స్టెత్ తీసి ఆ పాపని పరీక్షించాను. తరువాత మరగపెట్టి రెడీగా ఉంచిన సిరంజ్‌తో నా దగ్గర ఉన్న ఇంజక్షను ఒకటి ఇచ్చాను. అవడం నేను స్టడీ చేయకుండా ట్రీట్‌మెంట్ ఇవ్వడం తప్పు. కాని అప్పటి పరిస్థితులలో అంతకన్నా చేయగలిగింది ఏమీ లేదు.

"మీరు డాక్టరా బాబూ !!??" అన్నాడు ముసలాయన ఆశ్చర్యంగానూ ఆనందంగానూ.

"అవునండి. పాపని ఆ సీట్లో పడుకోబెట్టి మీరు నా సీట్లోకి వచ్చి కూర్చోండి" అన్నాను.

"నేను నిలుచుంటాను బాబూ. మీరు కూచోండి."

"పరవాలేదు. మీరు పెద్దవారు" అంటూ నా సీట్లో ఆయనని కూచోపెట్టాను.

"పాపం ఆ బిడ్డ మనమ్ము బస్సెక్కిన దగ్గర్నుంచీ కూడా స్థిమితంగా లేదండి. ఇక్కడ కూచున్నా దృష్టి పాపమీదేనండి"

"ఆహా" అంటూ పాప చేయి అందుకున్నాను. 'పల్స్' బాగానే ఉంది. పాప మెల్లిగా నిద్రలోకి జారుకోవడం చూసి సంతృప్తిపడ్డాను.

"పరవాలేదులెండి ఇప్పుడు బాగానే ఉంది. నేను అక్కడ డాక్టరుకి మిమ్మల్ని పరిచయం చేస్తాను. కంగారు పడవలసిన పనేమీలేదు. ఒకటి రెండు రోజులలో పూర్తిగా కోలుకుంటుంది." ఆ యువకుడి కళ్లల్లో కృతజ్ఞతా పూర్వకమైన అశ్రువులు కనిపించాయి.

"చాలా థేంక్సు డాక్టరుగారూ. మీ మేలు ఈ జన్మలో మరవలేను." అన్నాడు చేతులు జోడిస్తూ.

"నోనో! నేను చేసిందేముంది!? ఏదో సమయానికి దగ్గర ఉన్న ఇంజక్షను ఇచ్చానంతే. బైదిబై డాక్టర్ సుకుమార్ అని స్పెషలిస్టు ఉన్నాడు. ఆయన దగ్గరికి వెడదాం. నేను కూడా వస్తాను."

"మా తల్లీ తండ్రీ దాని చిన్నప్పుడే పోయారండి. నా చిన్నారి చెల్లాయి లేకపోతే నేను బతకలేనండి" అతని కంఠం బొంగురుపోయింది.

"నోనో! దేరీస్ నథింగ్ టు వర్రీ. షివిల్ బి పెర్‌ఫెక్ట్లీ ఆల్‌రైట్"

"మీరు నా సీట్లో కూచోండి డాక్టర్" అన్నాడతను.

"పరవాలేదు. నేను పాపని చూస్తూ ఉంటాను. మీరేమి గాబరా పడకండి. మీ సీట్లో వెళ్లి కూచోండి" అంటూ పక్కన ఉన్న రాడ్‌కి ఆనుకుని నిలబడ్డాను.

శకుంతల, రాధ అనే అమ్మాయిల మొహంలో కత్తివాటుకి నెత్తురు చుక్క లేదు. సహజం.

సరిత, "మాడమ్ రాధా, సభ్యత, సంస్కారం అని లెక్చరు దంచావే. ఇప్పుడు తెలిసింది మీలో "కల్చర్" ఎంతుందో. నాగరికత, సంస్కృతి లాంటి ఏ ఒక్కరి సొంతం కావని తెలుసుకోండి. రేపు మీరు డాక్టర్లు కాబోతున్నారు. కొంచెం విశాలంగా ఆలోచించడం నేర్చుకోండి" అంది కోపంగా. నిజం చెప్పాలంటే నా మనస్సులో ఉన్న మాట సరిత చెప్పింది. బస్సు బయలుదేరింది.

ఆ పాపని హాస్పిటల్‌లో చేర్పించి, నేను ఇంటికెళ్లేసరికి మా మరదలు విద్యను చూస్తూ గేటు దగ్గర ఉంది. "హలో బావా. ఏమిటి ఇంత ఆలస్యం?! కంగ్రాట్యులేషన్స్!! ఆడపిల్ల" అంది నవ్వుతూ.

"థాంక్యూ" అన్నాను లోపలికి నడుస్తూ: "పుట్టింది 'సరిత'లా అవుతుందో లేక 'రాధ'లా అవుతుందో" అనుకున్నాను మనస్సులో.

## సామ్యం

సంఘం నిలకడకు
చట్టం అవసరం—
మనిషి మనుగడకు
మనిషి ఆవశ్యకం—
సంఘ విద్రోహులను
అణచలేని చట్టం,
మశకాలను పారద్రోలాలని
వేసుకున్న ఫ్యాను వంటిది;
మనిషి మనిషిని దోచుకునే ఆశ
మంచం తెరలను పట్టి
వ్రేలాడుతున్న దోమలాంటిది.

— సూర్యట్రాన్